# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 24 సెప్టెంబరు , 2026 | పేజీలు :06




ఆయుర్వేదం, యోగా అలవాటుగా మార్చుకోవాలి 2



## గణపతికి ఎమ్మెల్యే పూజలు

ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించిన ఆయన ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ గణపతి ఊరేగింపు శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళిస్వామి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు ఎండి.ముస్తాఫా, నాయకులు గుమ్మడి కుమారస్వామి, విహెచ్‌పి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడికి గణనాథులు

వాడవాడల అంబరాన్నంటిన సంబురాలు

కన్నుల పండువగా శోభాయాత్రలు

నృత్యాలతో హోరెత్తించిన యువత

తీరొక్క నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు బుధవారం నిమజ్జనంతో ముగింపు పలికారు. తొమ్మిది రోజుల పాటు దూప, దీప నైవేద్యాలతో విశేష పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యలు గంగమ్మ ఒడికి చేరారు. విఘ్నేశ్వరుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నిమజ్జన తరువాయి 2లో



నూతన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ 2

ఘనంగా శ్రీకృష్ణ గోపాల కాలువలు



2



రెగ్యులర్ ఇఒ వచ్చినా మారని తీరు! 5

ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



2

# గంగమ్మ ఒడికి గణనాథులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రక్రియ వైభవంగా సాగింది. మండల కేంద్రంలో పద్మశాలి సంఘం భవనంలో గత 9 సంవత్సరాలు గా మట్టి గణపతిని ప్రతిష్టించడంతోపాటు, ఈ ఏడాది మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 12 మండపాలలో 12 మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు గ్రామ యువత పూనుకున్నారు. ఉదయం నుంచే గణేష్ మండపాల వద్ద, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన నిర్వాహకులు అనంతరం వాడవాడల ప్రతిష్టించిన ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఊరేగింపుగా సాగిన శోభయాత్రలో బ్యాండ్ మేళాలు, డప్పు చప్పుల కనుగుణంగా యువతి యువకులు నృత్యాలు చేశారు. మహిళలు దాండియా, కోలాటాలు ఆడి సందడి చేశారు. జై బోలో గణేష్ మహారాజ్‌కి, గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో నిమజ్జన ప్రదేశాలకు తరలించారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గణనాథుడి వెంట భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మహిళలు, చిన్నారులు సైతం నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గోదావరి, వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేసి వెళ్లిరా... విగ్నేశ్వర అంటూ సాగనంపారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో మండలంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు. ప్రధాన నిమజ్జన మార్గాల్లో బందోబస్తు ఏర్పాటు చేసి ఊరేగింపులు సజావుగా సాగేలా పర్యవేక్షించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించారు. నిర్వాహకులు సైతం అధికారులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేశారు.



## ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కల్యాణోత్సవానికి కౌన్సిలర్ సిరిపురం శ్రీలత శ్రీనివాస్, ఆలయ ఈఓ, ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆయుర్వేదం, యోగా అలవాటుగా మార్చుకోవాలి

జనరల్ ఆసుపత్రి సూపరింటెం-డెంట్ డా.ప్రవీణ్ కుమార్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజలు రోజువారి జీవితంలో ఆయుర్వేదం, యోగ రెండింటినీ అలవాటుగా మార్చుకోవాలని సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రవీణ్ కుమార్ సూచించారు. జాతీయ 11వ ఆయుర్వేద దినోత్సవం, ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెగా ఆయుర్వేద ఉచిత క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపును హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ ఆయుర్వేదం అలవర్చుకోవడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ఈ మెగా ఉచిత క్యాంపు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా.సుమన్మోహన్, డా.ప్రవీణ్, డా.కపిల్, డా.కాశీనాధం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ శాఖ నోడల్ అధికారి డా.శశి ప్రభ, డిప్యూటీ నోడల్ అధికారులు డా.రాంమూర్తి, డా.నవీన్ కుమార్, కన్వీనర్ డా.స్వాతి, డా.నస్రీన్, డిపిఎం తిరుపతి, డా.శ్వేత, డా.కృష్ణవేణి, డా.దీప్తి, ఫార్మసిస్టులు పుష్పలత, శ్రీనివాస్, రాజేశ్వర్, లావణ్య, ప్రవీణ్, విజయ, సరోజ, లక్ష్మణ్, యోగ శిక్షకులు శ్రీనివాస్, స్వప్న, కృష్ణ, అశోక్, శ్రీకాంత్, శిరీష్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## గోలివాడలో నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

'ఎల్లంపల్లి' నుంచి నీటి విడుదల



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ సమీప గోదావరినది తీరాన వినాయక నిమజ్జన ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ బుధవారం పరిశీలించారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాశయం నుంచి 5,324 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయించినట్లు మనాలి ఠాకూర్ తెలిపారు. గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గోదావరినది తీర ప్రాంతాల్లో తగిన నీరు ఉండేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నది తీరాన ఉన్న శివాలయంలో ఆమె పూజలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రత చర్యలు చేపట్టాలని, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు దీపాలు, ట్రాఫిక్ సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాకవరం భవాని శివప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ సంయుక్తంగా ప్రారంభించి లబ్దిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా పని చేస్తాయని అన్నారు. గతంలో ఉన్న సాధారణ రేషన్ కార్డుల స్థానంలో ఇప్పుడు అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన స్మార్ట్ కార్డులను ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. ఈ కొత్త కార్డుల వల్ల లబ్దిదారులకు రేషన్ పంపిణీలో పూర్తి పారదర్శకత పెరుగుతుందని బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఉంటుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్డులు అందేలా చూస్తామని గ్రామంలో ఎవరైనా కార్డులు రానివారు ఉంటే వెంటనే గ్రామ పంచాయతీలో సంప్రదించాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి, తహసీల్దార్ కనకయ్య, ఉప సర్పంచ్ కాషబోయిన విజయలక్ష్మి రాజు, వార్డు సభ్యులు పాతర వేణి అనిల్, నాగెల్లి హరీశ్, దున్నపోతుల సౌందర్య, కనుమల్ల లావణ్య, పెనుకుల శ్రీనివాస్, వేల్పుల భాగ్య, రాకం అనిల్ కుమార్, రాకం అంజమ్మ, చెరుకు సమ్మయ్య, గ్రామ పాలనాధికారి రమేశ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.రమేశ్, గ్రామ ప్రజలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేసిన ప్రాజెక్టు అధికారులు, ప్రభుత్వానికి ధన్యవాదాలు

సిపిఐ కౌన్సిల్ సభ్యుడు రమేష్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గణపతి నవరాత్రుల సందర్భంగా గణేష్ నిమజ్జనం కోసం గోదావరి నదిలో తగినంత నీరు లేకపోవడంతో నిమజ్జనం సజావుగా సాగేందుకు ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన మేరకు బుధవారం నీటిని విడుదల చేసేందుకు ప్రాజెక్టు అధికారులు చర్యలు తీసుకున్నందుకు ప్రభుత్వానికి మరియు అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం వరకు నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున నిమజ్జనం కోసం, సందర్శన కోసం వెళ్లే భక్తులు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన గోదావరి నది ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం కోరారు.

## బొగ్గు బ్లాక్‌ల వేలంలో సింగరేణి పాల్గొనాలి




**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** దేశవ్యాప్తంగా జరగనున్న 16వ విడత బొగ్గు బ్లాక్‌ల వేలంపాటలో సింగరేణి పాల్గొని కోయగూడెం, ఇల్లందు, శ్రావణపల్లి బ్లాక్‌లను దక్కించుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎమ్ఎస్) డిమాండ్ చేసింది. బుధవారం శ్రీరాంపూర్‌లోని బిఎమ్ఎస్ కార్యాలయంలో నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని బిడ్డింగ్‌లో పాల్గొనాలని కోరారు. కొత్త బ్లాక్‌ల ద్వారా సంస్థ విస్తరణ, కార్మికుల ఉద్యోగ భద్రత సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాజారాం కిరణ్‌కుమార్, జెల్ల తిరుపతి, అప్పల వీరయ్య, కనవేన సాగర్, మిట్ట మధుకర్, అరుణ్‌కుమార్ గౌడ్, కొమ్మ బాపు, గోళ్ల సురేష్, కుంట రాజు, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం / జన్నారం :** గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు పి.వాణి సూచించారు. జన్నారం మండలంలోని లోతెర్ర అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణికి సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భిణులు అదనపు ఆహారంతో పాటు తగినంత విశ్రాంతి తీసుకోవాలని, అప్పుడే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భోజనానికి ముందు, తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కుమారస్వామి, అంగన్వాడీ కార్యకర్తలు కవిత, కమల, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న ఎస్ఐ అనిల్ కుమార్

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** మండలంలోని గుంట్లపేట గ్రామంలో గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్యను బుధవారం ఎస్సై అనిల్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎస్సైని శాలువాతో సత్కరించారు. అలాగే గ్రామంలోని అభయాంజనేయ ఆలయ ప్రాంగణంలో హనుమాన్ గణేష్ మండలి ఏర్పాటు చేసిన గణపతిని కూడా ఎస్ఐ దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మండలి సభ్యులు ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్దంపేట్‌లో శ్రీకృష్ణ గోపాల కాలువలు

**ప్రజాపక్షం / హాజీపూర్ :** హాజీపూర్ మండలంలోని పెద్దంపేట్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణ గోపాల కాలువల కార్యక్రమాన్ని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా మూడేళ్లకోసారి రెండు రోజుల పాటు ఈ ఆధ్యాత్మిక వేడుకలు జరపడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్థులు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం భజన కార్యక్రమాలు నిర్వహించగా, బుధవారం శ్రీకృష్ణ అవతార నాటికను ప్రదర్శించారు. శ్రీకృష్ణుడి అవతార విశిష్టత, ఆధ్యాత్మిక సందేశాన్ని చాటిచెప్పేలా సాగిన నాటిక గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామంలోని ప్రజలంతా ఒక్కచోట చేరి భక్తి, సంప్రదాయాలు, ఐక్యతను చాటేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని గ్రామస్థులు పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుడికి నైవేద్యాలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని ఆర్యవైశ్య సంఘ భవనంలో బుధ వారం నవరాత్రి ఉత్సవాల ముగింపు సంద ర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు మంత్రి సతీష్, జనరల్ సెక్రటరీ జక్క సురేష్ ఆధ్వ ర్యంలో మహిళలు గణనాథుడికి 21 రకాల తీపి ప్రసాదాలను సమర్పించారు.అనం తరం మహిళలు కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరించారు.అదేవిధంగా పద్మ శాలి సంఘ భవనంలోని గణేశ్ మండపం వద్ద విగ్రహ దాత కొట్టాల సురేష్ ఆధ్వ ర్యంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు, పద్మశాలి సంఘ సభ్యులు,భక్తులు,తదిత రులు పాల్గొన్నారు.

## అధ్యక్షుడికి సరైన గౌరవం అందించాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషదాయకమై నప్పటికీ, పదవిలో ఉన్న వ్యక్తికి పార్టీ కార్యాలయంలో కుర్చీ విషయంలో సరైన గౌరవం దక్కడం లేదని మాజీ ఏఎంసి డైరె క్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్ అన్నారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ మండల అధ్యక్షుడి హోదాలో ఉన్న వ్యక్తికి కుర్చీ వేయకుండా, మరో బడా నాయకుడికి పెద్ద కుర్చీ ఏర్పాటు చేయడం చాలా బాధాకర మని అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు తగిన గౌరవం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అందరిని సమానంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లక్ష్మణ్ అన్నా రు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దళిత సామాజిక వర్గానికి చెందిన మండల అధ్యక్షుడు కి కుర్చీ విషయంలో సరైన న్యాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

## ఘనంగా వినాయకుడి శోభాయాత్ర

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి శోభాయాత్ర బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శ్రీభక్తాంజ నేయస్వామి దేవాలయ రథంపై గణపతి కొలువై మొదట ఊరేగింపుగా బయలుదే రగా, వెనుకాల మిగిలిన వినాయక విగ్రహా లతో రథాలు కదిలాయి. పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగించారు. భ క్తుల భాజాభజంత్రిలు, భక్తి పాటల సంద డితో శోభాయాత్ర వైభవంగా కొనసాగింది. మహిళలు, భక్తులు రథాలపై కొలువైన స్వామివారిని దర్శించుకుని పూజలు చేశా రు. అనంతరం సమీప గోదావరినది లో వి నాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

## చిల్లర రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై దృష్టి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కాంగ్రెస్ పార్టీలోని కొందరు చిల్లర రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధిపై ప్రజా సమ స్యలపై దృష్టి సారిస్తే బాగుంటుందని ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్ అన్నారు. అభివృద్ధిపై బహిరంగ సవాల్ సిద్ధమంటూ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి విసిరిన సభలకు ప్రతి సవాల్ విసిరి తొమ్మిదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, మూడేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిపై భరతమాత కూడలి వద్ద బహిరంగ చర్చకు జలపతి రెడ్డికి రావాలని సవాల్ విసిరారు. పార్టీ కార్యాలయంలో మండల అధ్య క్షుడు కి ఇవ్వాల్సిన కనీసం మర్యాద ఇవ్వకుండా, ప్రత్యేక కుర్చీ వేసుకుని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పాలనసాగి స్తుండడం విడ్డూరంగా ఉందని అన్నారు. నాయకులకు పదవులు ఇవ్వడమే కాకుండా తగిన గౌరవాన్ని ఇచ్చి పెద్ద రికం నిలుపుకోవాలని హితవు పలికారు. నామినేటెడ్ పద వులు కాకుండా ప్రజాక్షేత్రంలో పోటీ చేసి గెలుపొందితే బాగుంటుందని, సహకార సంఘాల ఎన్నికలను నామినే టెడ్ పద్ధతిలో కాకుండా ఎన్నికల ద్వారా నిర్వహించాలని,



ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తే నాయకుల భవి తవ్యం బయటపడుతుందని అన్నారు.మండల ప్రజలు నాయకుల స్థితిగతులను గమనిస్తున్నారని, కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి ప్రజా సమస్యలపై అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ,సిర్పూర్ మాజీ సర్పంచ్ గోవింద్ నాయక్, నాయకులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, సిద్ధ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో శాతవాహన కామర్స్ కళాశాల వాలంటీర్లు



**ప్రజాపక్షం/కరీంనగర్ రూరల్ :** శాతవాహన విశ్వ విద్యా లయ కామర్స్ కళాశాలలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగానికి చెందిన జాతీయ సేవా విభాగ యూనిట్ 3కు చెందిన 8 మంది విద్యార్థి వాలంటీర్లు 16 సెప్టెంబర్ నుంచి 22 సెప్టెంబర్ వరకు నిర్వహించిన 7 రోజుల యువ ఆపద మిత్ర శిక్షణా కార్యక్రమంలో పాల్గొ న్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన దళం ఆధ్వ ర్యంలో మంచిర్యాల జిల్లా గుడిపేట బెటాలియన్ క్యాంపులో నిర్వహించిన ఈ శిక్షణలో విపత్తుల సమ యంలో ప్రజలకు సహాయం అందించేందుకు అవసరమైన ప్రాథమిక జ్ఞానంతోపాటు ప్రాయోగిక నైపుణ్యాలను వాలం టీర్లు పొందారు. శిక్షణలో ప్రథమ చికిత్స, బిఎల్ఎస్ అండ్ సిపిఆర్, రక్తస్రావం నియంత్రణ, గాయాల సంరక్షణ, పాము, జంతువుల కాట్లకు ప్రాథమిక స్పందన, అగ్నిమా పక భద్రత, శోధనరక్షణ చర్యలు, నీటి రక్షణ, ఈత రోప్ రెస్క్యూ బాధితుల తరలింపు తదితర అంశాలపై సైద్ధాం తిక, ప్రాయోగిక శిక్షణ అందించారు. విపత్తుల సమ యంలో సమాజానికి సేవ చేయడానికి విద్యార్థుల్లో సేవా భావం, బాధ్యత, క్రమశిక్షణతోపాటు విపత్తు నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ శిక్షణ ఎంతో ఉప యోగపడిందని వారు పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసిన పిల్లి తేజ, ఆకుల ప్రణవి, కొక్కుల అశ్విని, దారావత్ దేవి, కె.రమేశ్, ఎం.ప్రదీప్, టి.మనీషా, కావేరి వేల్పులను ప్రిన్సిపల్ డా.ఎన్.వి. శ్రీరం గప్రసాద్, ఓఎస్డీ డా.డి.హరికాంత్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్ డా ఈ.మనోహర్, ప్రొగ్రామ్ ఆఫీసర్ డా.కె.తిరుపతి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా ముగిసిన అనలిటికల్ మెథడ్స్‌పై కార్యశాల

**ప్రజాపక్షం/కరీంనగర్ రూరల్ :** శాతవాహన విశ్వవిద్యా లయంలోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్ ఇన్ అనలిటికల్ మెథడ్స్ అనే అంశంపై రెండు రోజుల కార్యశాల ముగింపు సమావేశం డా.నమ్రత అధ్యక్షతన డా.బి.ఆర్.అంబేడ్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వ విద్యాలయ విసి ఓఎ స్డి డా.హరికాంత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రయోగాత్మక విశ్లేషణా పద్ధతులపై జరిగిన ఈ కార్యశాల ఎన్నో వినూత్నమైన విషయాలు నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడిందని పరిశోధనలపై మక్కువ కలిగేలా నూతన విష యాలను నేర్చుకుని విషయ పరిజ్ఞానంపై ఆసక్తిని కలిగించే అంశాలు ప్రయోగశాలలో అభ్యసించడం వల్ల విద్యార్థులు ఎంతో నేర్చుకున్నారని ఇలాంటి కార్యశాలలు చాలా జరు పుకొని విభిన్న ప్రయోగాలకు రసాయన శాస్త్రం మూల కేంద్రం కావాలన్నారు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌లో మంచినీటిలోని సాంద్రత గురించి జరిగిన పరిశోధన, పాల లోని కాల్షియం సాంద్రత, ఆర్గానిక్ సపరేషన్ ప్రాసెస్ వంటి అంశాలపై కూలంకశంగా నేర్చుకోవడం జరిగింది. ముగింపు సమావేశానికి ఆచార్య జయంతి గౌరవ అతిథిగా హాజరవగా కన్వీనర్‌గా బిఓఎస్ చైర్మన్ డా.ఎం.సరసిజ వ్యవహరించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ వర్క్‌షాప్‌లో విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా.రాజు, డా.విజయ్‌కుమార్, డా.మధు, డా.మల్లారెడ్డి, డా.గణేశ్ బాబు, డా.రఘు, సురేష్ కుమార్, శిరీష్, సాంఘిక సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని బొంకూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే జారీ చేయబడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డు లను గ్రామ సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్,జిపిఓ జనా ర్ధన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదా రులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. స్మార్ట్ రేషన్‌కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవ సర సరుకులను పొందడంతో పాటు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను పొందేందుకు రేషన్ కార్డు ముఖ్యమైన గుర్తింపుగా ఉపయోగపడుతుందని పేర్కొ న్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న



సంక్షేమ, పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబా నికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఆవునూరి శ్రీధర్, జిపిఓ జనార్ధన్, వార్డు సభ్యులు, రేషన్ డీలర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిణామాలు ఏవైనా పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రెండు రోజులుగా మల్లాపూర్ మండ లంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు పాత్రికేయులపై దుర్భాషలాడిన తీరు సరికాదని స్పందిస్తూ పరిణా మాలు ఏమైనా పాత్రికేయులకు కాంగ్రెస్ పార్టీ తరపున బహిరంగ క్షమాపణ చెబుతున్నామని కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినే టర్ వాకిటి సత్యం రెడ్డి విడుదల చేసిన సెల్ఫీ వీడియో సోషల్ మీడి యాలో వైరల్‌గా మారింది. ప్రజా సమస్యల పట్ల పోరాడుతున్న పాత్రికేయులకు కాంగ్రెస్ పార్టీ తరపున తాము అండగా ఉంటా మని, అక్రమాలు చేసేవారిని నిగ్గు తేల్చే హక్కు పాత్రికేయులకు ఉందని, పాత్రికేయుల సమస్యను రాజకీయ దురుద్దేశంతో చూడ కుండా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చీమలు పెట్టుకున్న పుట్టల్లో పాము దూరినట్లుగా కొందరు దూరి పార్టీ పరువు తీస్తున్నారని వారిపై అధిష్టానం దృష్టికి సైతం తీసుకెళ్తా మన్నారు. ఇంతటితో పాత్రికేయుల సమస్య సద్దుమనుగుతుందని ఆశిస్తున్నామని వీడియోలో పేర్కొన్నారు. కాగా దుర్భాషలాడిన వ్యక్తి ఒకరైతే రాష్ట్ర స్థాయిలో నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు బహిరంగంగా పాత్రికేయులకు క్షమాపణ చెప్పడం చర్చనీయాంశమైంది.

## వినాయక నిమజ్జన వేడుకలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమ జ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయకుని నిమజ్జనం వేడుకలకు నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తెలం గాణ భవన్ నుంచి మానేరు నది వరకు శోభయాత్ర నిర్వహించి మానేరు నదిలో వినాయకుని నిమజ్జనం కార్యక్రమం నిర్వహిం చారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొండూరు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు శ్రీ గణేష్ యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాద విత రణ కార్యక్రమాన్ని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బుధ వారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణితో కలిసి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, గడిల సురేష్, హరిక్రిష్ణ తది తరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో భారీ వర్షం.. వినాయక నిమజ్జనానికి ఇక్కట్లు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో భారీ వర్షం కురవడంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు ఇబ్బందులు ఎదు రయ్యాయి. నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తులు వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. భారీ వర్షం కారణంగా రహదారులు బురదమయంగా మారడంతో వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. నిమజ్జన ప్రాంతాల్లో అధికారులు అప్రమ త్తంగా ఉండి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టారు. భారీ వర్షం మధ్య కూడా వినాయక నిమజ్జన కార్య క్రమం కొనసాగింది. నాయిని చెరువు వద్ద మొదటి గణేశ్ విగ్రహ నిమజ్జనం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ హుజురాబాద్ ఆర్‌డి వో, తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున స్వామి, సిఐ రా మకృష్ణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ పాల్గొన్నారు.



## తబితా ఆశ్రమంలో అన్నదానం

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పుట్టిన రోజు పురస్కరించుకొని పట్టణంలోని తబితా ఆశ్రమంలో బీఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడిశెట్టి రవీందర్, ఉప్పరి లక్ష్మణ్, ఈదునూరి నర్సింగ్, ఆశాది వేణుగోపాల్, కత్తరమల్ల నర్సింగ్, అర్శనపల్లి రాజు, మాచర్ల నరేష్, ఖలీల్‌పాషా, జగన్మోహన్ రావు, అంతర్గాం మండల నాయకులు కరివేద శ్రీనివాస్‌రెడ్డి, కాంపెల్లి సంతోష్, ఆవునూరి రాజేష్, గుమ్ముల నవీన్, ఆవునూరి ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంచారు. బాణా సంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛత హిసేవపై అవగాహన

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని వెంకటపూర్ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మెడిశెట్టి పద్మ బాలయ్య పరిశీలించారు. బుధవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యహ్నా భోజన పథకం తీరు పరిశీలించి, నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొట్టె శ్రీకాంత్, కార్యదర్శి కరుణాకర్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 27న 'చలో యాదగిరిగుట్ట'ను జయప్రదం చేయండి

### మంథని నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం పిలుపు



**ప్రజాపక్షం/ముత్తారం :** ఈ నెల 27న యాదాద్రి (యాదగిరిగుట్ట)లో నిర్వహించనున్న 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ మహాసభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మంథనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్, మంథని సాయికుమార్, బండారి సుధాకర్ మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో మంథని ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. ఈ సభకు మంథని నియోజకవర్గం నుండి ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు భారీ సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సిద్ధించి ఇన్నేళ్లవుతున్నా ఉద్యమకారుల గుర్తింపు,సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.యాదగిరిగుట్ట సభకు వచ్చే ప్రతి ఒక్క ఉద్యమకారుడు గతంలో తాము చేసిన పోరాటాలు,జైలు జీవితం,కేసులకు సంబంధించిన పూర్తి ఉద్యమ ఆధారాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ఈ సందర్భంగా నేతలు సూచించారు. భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని,నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# అట్టహాసంగా ఆధ్యాత్మిక శోభ.. అన్నదాన కార్యక్రమాలు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా ముగిశాయి.ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని గణనాథుని మండపాల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమాల్లో కులమతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరూ ఏకమై,మమేకమై పాల్గొన్నారు.ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అందరూ కలిసికట్టుగా భక్తులతో పాటు కూర్చుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.అన్నదాన కార్యక్రమాల అనంతరం భక్తుల జయజయధ్వానాలు,కోలాటాలు,డప్పు వాయిద్యాల నడుమ వినాయక విగ్రహాల నిమజ్జన మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# టికె. రమేష్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ టీవీ9 & సిటీ కేబుల్ సీనియర్ పాత్రికేయలు టి.కే రమేష్ అకాల మరణం తనని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. రమేష్ మరణ వార్త తెలియగానే సుల్తానాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి రమేష్ ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. రమేష్ అకాల మరణం తనని తీవ్రంగా కలిసి వేసిన రమేష్ కుటుంబ సభ్యులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ మినిపాల ప్రకాష్ రావు,కౌన్సిలర్లు మీడియా మిత్రులు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# లక్కీ డ్రాలో లడ్డు గెలుచుకున్న పాత్రికేయుడు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీలో భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో బుధవారం తీసిన లక్కీ డ్రాలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు ముతికెల శ్రీధర్ ఐదు కేజీల లడ్డూను గెలుపొందారు. నవరాత్రుల్లో ఉత్సవ భరిత వాతావరణం లో విశేష పూజలు అందుకున్న గణేశుని చేతిలో నైవేద్యంగా పెట్టిన లడ్డు ఎలాంటి తారతమ్యాలు లేకుండా భక్తులకు అందాలనే ఉద్దేశంతో ఉత్సవ కమిటీ నగదు కూపన్లను రాయించి లక్కీ డ్రా తీసినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.గణేశుడికి విశేష పూజలు చేసిన అనంతరం లక్కీ డ్రాలో లడ్డు గెలుచుకున్న శ్రీధర్ కు ఉత్సవ కమిటీ సమక్షంలో లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉ త్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల కరుణాకర్,ఆకుల అం జ య్య, భవాని యూత్ క్లబ్ సభ్యులు ఆ కుల విష్ణువర్ధన్, డి .మధు, కొయ్యడ,సాయి,శివకుమార్ ,ఆకుల సందీప్ ,ఆకు ల జ యవర్ధన్, శెట్టి శ్రీనివాస్,దేవాన ంద ,సాయికిరణ్, పూ జా రి ,సాయినాథ్ ఇతర యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డిజె బాక్స్‌ల విరాళం




**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కుమ్మరిపల్లె యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన గణేశ్ మండపానికి మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్ రావు రూ.10,000,ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణిశంకర్ దంపతులు రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు.గణేశ్ మండపం వద్దకు డీజే బాక్స్ ల కోసం నగదును అందజేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ..గణేశ్ ఉత్సవాల నిర్వహణకు తమకు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటీసీ జగన్‌మోహన్ రావు,మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణిశంకర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.తమకు అండగా నిలిచి ఉత్సవాల నిర్వహణకు సహకరించడం సంతోషంగా ఉందన్నారు.అందరి సహకారంతో గణేశ్ ఉత్సవాలను ఘ నంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల వార్డు సభ్యులకు ఫోరం అధ్యక్షులు కుక్కల చంద్రమౌళి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గణనాథుడి నిమజ్జన వేళ భక్తులకు నిరాశ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షం గణేష్ నిమజ్జన వేడుకలపై నీళ్లు చల్లింది.తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేళ వర్షం ముంచెత్తడంతో భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు.మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం నుంచి నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు,భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.స్వామివారిని సాగనంపేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ వర్షం కురిసింది.ఊహించని ఈ వర్షంతో నిమజ్జన ఊరేగింపులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.తొమ్మిది రోజుల పాటు కోలాహలంగా సాగిన ఉత్సవాల ముగింపు వేళ వర్షం కురవడంతో, వేడుకలను అనుకున్న రీతిలో జరుపుకోలేకపోయామని భక్తులు విచారం వ్యక్తం చేశారు.వర్షం కారణంగా పలు చోట్ల నిమజ్జన కార్యక్రమాలు ఆలస్యంగా సాగాయి.

## మంత్రి శ్రీధర్ బాబుకు విద్యార్థి నాయకుల కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పట్టణానికి వెలుపల మల్లెపల్లి సమీపంలో ఉండటంతో విద్యార్థిని, విద్యార్థులు కళాశాలకు వెళ్లేందుకు,తిరిగి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థి నాయకుడు బెజ్జంకి దిగంబర్ తెలిపారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సంబంధిత విద్యాశాఖ అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.మంత్రి ఆదేశాల మేరకు మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంథని హైస్కూల్‌లోకి,బాలుర జూనియర్ కళాశాలను కాలేజీ గ్రౌండ్‌లోకి మార్చేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.విద్యార్థుల రాకపోకలకు సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు విద్యార్థి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ సహిందర్ రెడ్డి,కౌన్సిలర్ ఎల్లంకి వంశీతో పాటు మున్సిపల్ పాలకవర్గానికి బెజ్జంకి దిగంబర్ కృతజ్ఞతలు తెలిపారు.

## క్లబ్ సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు అయిన సందర్భంగా అయ్యప్ప దీక్షా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ప్రధాన అర్చకులు గుండయ్య శర్మ, పందిర్ల శ్రీనివాస్ గురు స్వామి పూజలు చేసి ఆశీర్వచనం అందించారు. అనంతరం సభ్యులకు శాలువలు కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో చకిలం మధు, చింత రాజు, కోల బాపురెడ్డి, దూస శ్రీనివాస్, మాదాసు నాగరాజు, గంట కిరణ్, మంగళ శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ దేవరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్, కల్లు డిపోల బంద్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంతో పాటుగా అన్ని గ్రామాల్లో ఉన్న మద్యం షాపులు రెండు రోజులు ఎల్లారెడ్డిపేట ప్రోహిబిషన్ అధికారులు బంద్ చేయించారు. బుధవారం సిఐ రేండ్ల విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపూర్, గొల్లపల్లి, బొప్పాపూర్‌తో పాటుగా అన్ని మద్యం దుకాణాలు, కల్లు దుకాణాల స్టాక్ రిపోర్టును చెక్ చేసుకొని సీల్ చేశారు. గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జర కుండా, శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా రెండు రోజులుపాటు మద్యం సరఫరాను నిలిపి వేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ మోసిన్, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

# రెగ్యులర్ ఇఓ వచ్చినా మారని తీరు!

## కాల్వ ఆలయంలో గాలిలో దీపంలా భద్రత

## హుండీపై ఉన్న శ్రద్ధ వసతులపై ఏదీ?

## కాల్వ నరసింహస్వామి ఆలయంలో కరవైన సౌకర్యాలు



**ప్రజాపక్షం /నిర్మల్/దిలావర్‌పూర్ :** మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్ఠకు చేరింది. రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణా రాహిత్యం వల్ల ఆలయ ప్రాశస్త్యం దెబ్బతింటోందని స్థానికులు, భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రత, పరిశుభ్రత, నిత్య పూజా విధానాలలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పరిశుభ్రత శూన్యం – కరవైన కనీస వసతులు :** రోజూ జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుంటారు. అయితే ఆలయ ప్రాంగణంలో కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో చెత్తాచెదారంతో అస్తవ్యస్తంగా మారుతోంది. నిత్య పూజా విధానాల నిర్వహణలో సరైన ఏర్పాట్లు లేక భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు కనీసం తాగునీరు, నీడ, శౌచాలయాలు వంటి వసతులు కల్పించడంలో పాలకమండలి, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడుతున్నారు.

**గాలిలో దీపంలా ఆలయ భద్రత :** స్వామివారి ఆభరణాలు, హుండీ కానుకలు, భక్తుల రక్షణకు కీలకమైన భద్రతా ఏర్పాట్లు అధ్వానంగా తయారయ్యాయి. ఆలయ ప్రాంగణంలోని సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయకపోవడం, తగినంత సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో భద్రత గాలిలో దీపంగా మారింది. ఏ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగుతుందోనని భక్తులు భయాందోళన చెందుతున్నారు.

**అధికారులు మారినా మారని దుస్థితి :** గతంలో ఇన్చార్జి అధికారి ఉన్నప్పటి అస్తవ్యస్త పరిస్థితులే, ఇప్పుడు రెగ్యులర్ ఈవో (EO) బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కొనసాగుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భద్రతా ఏర్పాట్లు మెరుగుపరచాలని, సీసీ కెమెరాలను పునరుద్ధరించి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండలంలోని ఝరిబి గ్రామవాసి గుర్ల భోజన్న ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు.ఈ విషాద వార్త తెలియగానే బుధవారం ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు గ్రామానికి చేరుకున్నారు.భోజన్న కుమారులు దర్శన్, అశోక్, దినేష్ లను కలిసి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, మృతుని ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ రాజన్న,మేకల దేవిదాస్, పోశెట్టి,మౌలా ఖాన్,నాగన్న, బాబు,రాములు,దిగంబర్ పటేల్,కేశవ్,మాధవ్, రమేష్, పిరాజి, శ్రీనివాస్ తదితర నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన సుంకేట పోశెట్టి

**ప్రజా పక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంఅబ్దుల్లాపూర్ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ మోక్ష కర్ర గణపతి ని తెలంగాణబీసీహక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేటపోశెట్టి మంగళవారం సాయంత్రం భక్తి శ్రద్దలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించామని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి వినాయకుని జ్ఞాపిక తొ పాటు శాలువాతో సన్మానించారు. బి ఆర్ ఎస్ కిరణ్ కొమ్రే వార్,తదితర నాయకులు విడిసి సభ్యులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఆర్‌టిసి అసిస్టెంట్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ధనుంజయ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ఆర్టీసీ డిపో నూతన అసిస్టెంట్ మేనేజర్‌గా సీ.హెచ్. ధనుంజయ్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో ప్రాంగణంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, ఆర్టీసీ కార్మికులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా టీఎమ్‌యూ నాయకులు మాట్లాడుతూ డిపో అభివృద్ధితో పాటు కార్మికులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన అసిస్టెంట్ మేనేజర్ చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా బస్సు సర్వీసుల నిర్వహణ, కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఏఎం ధనుంజయ్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో నిర్మల్ డిపో ప్రగతికి, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీఎమ్‌యూ నాయకులు పి.నారాయణ,హన్మంత్,శంకర్ (నర్సాపూర్),రమణ,రమేష్,వర్మ, మదన్లతో పాటు పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సందడితో స్నేహ గణేష్ మంటలి వేడుకలు



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని సిటిజన్ యుథ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన స్నేహ గణేష్ మండలి సభ్యులు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా మొదటి రోజు మహిళామణుల కోసం ముగ్గుల కార్యక్రమాన్ని నిర్వహించగా,రెండవ రోజు కోలాటం,మూడవ రోజు కుంకుమార్చన కార్యక్రమాలను చేపట్టారు. 4వరోజు 108 నైవేధ్యాలు,5వ రోజు భజన బృందాలచే ఆధ్యాత్మిక గీతాల ఆలాపన, 6వ రోజు విద్యార్థుల కోసం చిత్రలేఖనం,వ్యాసరచన, 7వరోజుఅంత్యాక్షరి,8వ రోజు ఇరుముడి సినిమా ప్రదర్శన 9వ రోజు నృత్య ప్రదర్శన,10వ,రోజు పాటల పోటీ,11వ రోజు బహుమతులుప్రదానోత్సవం,12వ,రోజు అన్నం దానం,13వ,రోజు లడ్డు వేలం పాట, గణేష్ శోభ యాత్ర పుర వీధుల్లో నిర్వహించనున్నారు.గణేష్ ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గణేష్ దర్శనం చేసుకొని పూజలు చేశారు. నిమజ్జనం గురించి పలు సూచనలు కమిటీ సభ్యులకు తెలియజేశారు. 13 రోజులు గణేష్‌ఉత్సవాలు ప్రజల మధ్య స్నేహాభావం,ప్రేమ,ఐక్యతను చాటుతాయని స్నేహ గణేష్ కమిటీ సభ్యులు తెలిపారు.

## కుప్టి పార్క్‌లో ఘనంగా వన మహోత్సవం



**ప్రజాపక్షం /తానూర్ :**తానూర్ మండలం వాడ్గావ్ గ్రామ పంచాయతీ పరిధిలోని కుప్టి పార్క్ లో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ,హరితహారంలో భాగంగా పార్క్ ఆవరణంలో పలు రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సుమన్ బాయి గోవిందరావు పటేల్,హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తప్పనిసరి అని అన్నారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు.పార్క్ లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటామని,పార్క్ ను మరింత అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మద్యం బాటిళ్లు

### రాత్రివేళల పరిస్థితిపై ఆందోళన



**ప్రజాపక్షం/ మావల:** జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని క్రీడాకారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రీడాకారులు, యువత సాధన కోసం ఉపయోగపడాల్సిన క్రీడా ప్రాంగణంలో ఆర్‌ఎస్, బ్లెండర్స్ ప్రైడ్ వంటి ఖాళీ మద్యం బాటిళ్లు విచ్చలవిడిగా దర్శనమిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. రాత్రి సమయంలో కొందరు వ్యక్తులు స్టేడియం పరిసరాల్లో మద్యం సేవిస్తూ విక్రమార్కులుగా మారుతున్నారని, ఈ పరిస్థితులపై అధికారులు వెంటనే దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రివేళల్లో సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణ పెంచడంతో పాటు పోలీసు పెట్రోలింగ్ నిర్వహించి, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. క్రీడా ప్రాంగణ పవిత్రతను కాపాడేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## రిమ్స్ ప్రమాదం ప్రభుత్వ వైఫల్యమే



**ప్రజాపక్షం/ మావల:** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఎస్ఎన్‌సీయూ వార్డులో అగ్ని ప్రమాదం సంభవించి ముగ్గురు పసికందులు మృతి చెందడం ప్రభుత్వ వైఫల్యమేనని జనసేన పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ డా. చుంచు రాజ్ కిరణ్ ఆరోపించారు. ఐసీయూ, ఎన్ఐసీయూ విభాగాల్లో ఫైర్ సేఫ్టీ, ఎలక్ట్రికల్ వ్యవస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయకపోవడమే ప్రమాదానికి కారణమన్నారు. ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా వినయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పెర్కిట్ ఎంఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, రాంసన్, సుధాకర్, భూమేశ్వర్, దేవరాజ్, అశోక్, శ్రావణ్, దేవరాజ్, సంతు పాల్గొన్నారు.

## కాండ్లి గ్రామంలో చెత్త బుట్టల పంపిణీ చేసిన సర్పంచ్ వెంకటేష్

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాంతి గ్రామంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ మరియు అధికారులచే గ్రామంలో ని చెత్త బుట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గ్రామంలోని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదామని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇంటి ముందర ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండకూడదని తెలిపారు.సర్పంచ్ పలు సూచనలు తెలిపారు.

## తానూర్‌లో కోలాహలంగా గణేష్ నిమజ్జన ఊరేగింపు



**ప్రజాపక్షం/తానూర్ :** వినాయక చవితి వేడుకల ముగింపులో భాగంగా మండల కేంద్రంలో బుధవారం గణపతి నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.ఉదయం నుంచే మండపాల్లో కొలువైన గణనాథులను ట్రాక్టర్లపై అందంగా అలంకరించి గ్రామ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. డప్పు వాయిద్యాలు,డీజే సౌండ్ల నడుమ యువత చేసిన డ్యాన్సులు ఉత్సాహాన్ని నింపాయి. మధ్యాహ్నం వారి వారి మండపాల వద్ద లడ్డు వేలంపాట నిర్వహించి భక్తులకు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం భక్తిశ్రద్ధలతో గణేష్ విగ్రహాలను నిమర్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల వివరాల పరిశీలన

### ఎంపిడిఒ కోట ప్రసాద్



**ప్రజాపక్షం / సిర్పూర్ (టి):** మండలంలోని చింతకుంట, భూపాలపట్నం గ్రామ పంచాయతీల్లో చేయూత పింఛన్ లబ్ధిదారుల వివరాలను బుధవారం ఎంపిడిఒ కోట ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో పింఛన్ పొందుతున్న లబ్ధిదారుల వివరాలు, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు సక్రమంగా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## టైగర్ జోన్ రద్దు కోసం సంతకాల సేకరణ

**ప్రజాపక్షం / జన్నారం :** కవ్వాల్ టైగర్ జోన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష బుధవారానికి 32వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో మండలంలోని వివిధ గణేశ్ మండపాల వద్ద సంతకాల సేకరణ చేపట్టినట్లు పోరాట సమితి కన్వీనర్ శ్రీరాముల భూమాచారి తెలిపారు. ఉద్యమానికి ప్రజల మద్దతు కూడగట్టేందుకే గణేశ్ మండపాల వద్ద భక్తులు, ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు. టైగర్ జోన్‌ను రద్దు చేసి స్థానిక ప్రజల హక్కులు, జీవనోపాధికి రక్షణ కల్పించే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



## భోసి కర్ర వినాయకుని చెంతకు పోటెత్తుతున్న భక్తులు

### సంతాన ఫల పూజలతో పాటు సాంస్కృతిక కళా ప్రదర్శనలు

**ప్రజాపక్షం /తానూర్ :** కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా పేరుగాంచిన తానూర్ మండలం భోసి గ్రామ కర్ర వరసిద్ధి వినాయకుని ఆలయం భక్తుల రద్దీతో కళకళలాడుతోంది.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా బుధవారం నిర్వహించిన సంతాన ఫల కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు.సంతానం లేని దంపతులు ఉపవాస దీక్షతో స్వామివారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ ఆలయంలో పూజిస్తే సంతానం కలుగుతుందనే ప్రగాఢ నమ్మకంతో నిర్మల్,నిజామాబాద్,ఆదిలాబాద్ తో పాటు మహారాష్ట్ర నుండి కూడా భక్తులు వస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక వేదిక భక్తులను ఆకట్టుకుంది. జెడ్పీహెచ్ఎస్ భోసి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, భక్తి గీతాలు, నృత్యాలు అందరినీ అలరించాయి.అలాగే హైదరాబాద్ కు చెందిన 3వ తరగతి చిన్నారి, అంతర్జాతీయ




కూచిపూడి కళాకారిణి బొమ్మకంటి సహస్ర, (తండ్రి హరీష్ గౌడ్, తల్లి మానస) ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇప్పటికే సింగపూర్, మలేషియా, బ్యాంకాక్, నేపాల్, శ్రీలంక దేశాలలో తన నృత్య ప్రతిభను చాటిన చిన్నారి స్వామివారి సన్నిధిలో చేసిన ప్రదర్శనకు భక్తుల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉత్తం బాలేరావ్, స్థానిక సర్పంచ్ పసుల సాగర్ బాయ్‌నాగనాథ్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామ కమిటీ,పాఠశాల ఉపాధ్యాయులు,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొబైల్ సిగ్నల్ సమస్య పరిష్కారానికి చర్యలు

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలోని ఏడు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న మొబైల్ సిగ్నల్ సమస్యపై స్పందించి పరిష్కారం కోసం చర్యలు చేపట్టిన జాతీయ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అదితకు మూడు గ్రామపంచాయతీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చిలపల్లి, మేడిపల్లి, పెద్ద మాలిని సహా పరిసర గ్రామాల్లో తీవ్రంగా ఉన్న సిగ్నల్ సమస్యపై సెప్టెంబర్ 15న ఆమె కలెక్టర్‌తో చర్చించారు. మరుసటి రోజు స్వయంగా ఆయా గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ టవర్ల సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు రత్నకుమార్‌ను కలిసి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని కోరారు. జియో టవర్లకు



సిగ్నల్ అందుబాటులోకి తెచ్చేందుకు జియో రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి త్వరలోనే సేవలు ప్రారంభమయ్యేలా హామీ తీసుకువచ్చారు. గ్రామాల సమస్య పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తూ కృషి చేస్తున్న అదితకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు సింగరేణి పెద్దపీట

### జీఎం మునిగంటి శ్రీనివాస్

**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** పర్యావరణ పరిరక్షణకు సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తోందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. శ్రీరాంపూర్ ఒకటో గని ప్రాంగణంలోని ప్రాజెక్టు అధికారి కార్యాలయం ఎదుట బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జీఎం శ్రీనివాస్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెక్టారు విస్తీర్ణంలో ఐదు రకాల 500 మామిడి మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏరియా పరిధిలో ఏటా సుమారు రెండు లక్షల మొక్కలు నాటుతూ పచ్చదనం పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పచ్చదనం పెంపుతో పాటు కాలుష్య నియంత్రణకు యాజమాన్యం పటిష్ట చర్యలు చేపడుతోందన్నారు. పండ్ల మొక్కలు నాటడం వల్ల కోతులు, మూగజీవాలకు ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. గనుల పరిసరాల్లో పర్యావరణ సమ




తుల్యత కాపాడేందుకు మొక్కల పెంపకాన్ని మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. ఒకటో గని ప్రాజెక్టు అధికారి సిహెచ్.వెంకటేశ్వర్లు, నిర్వాహణాధికారి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజినీర్ నాగరాజు, ఐకె గని ప్రాజెక్టు అధికారి ఎ.వి.రెడ్డి, గుర్తింపు సంఘం శాఖ కార్యదర్శి బాజీ సైదా, ముఖ్య గనుల వైద్యాధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు లక్కాకుల మహేష్, అటవీ విభాగం ఉప ప్రధాన నిర్వాహణాధికారి హరినారాయణ, పౌర నిర్మాణ విభాగం అధికారి రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా ఉపాధి కల్పనా శాఖ, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ, నిరుద్యోగ యువత కోసం వివిధ కంపెనీల సహకారంతో ఉద్యోగ మేళాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ మేళాలు చేపడతామన్నారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక రంగంలో స్థిరపడాలనే లక్ష్యంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేళాకు మొత్తం 70 మంది అభ్యర్థులు హాజరుకాగా, కెకె



సోలార్ ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యం ఇంటర్వ్యూలు నిర్వహించి 21 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసింది. అర్హత సాధించిన వారికి అక్కడికక్కడే నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.లక్ష్మి నరసింహం, ప్లేస్‌మెంట్ సెల్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఇ.శారద, అకడమిక్ కోఆర్డినేటర్ డి.జనార్దన్, అధ్యాపకుడు ఎం.రాజేశ్వర్ పాల్గొన్నారు.

## కదిలి పాపహరేశ్వర ఆలయ హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం /దిలావర్‌పూర్ :** కదిలి శ్రీమాతా అన్నపూర్ణేశ్వరీ సమేత పాపహరేశ్వర ఆలయ హుండీ లెక్కింపును బుధవారం ఆలయ చైర్మన్ వెంకట్రావు పటేల్, ఈవో రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గత రెండు నెలల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.8,85,629 ఆదాయం సమకూరినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మాధవరావు పటేల్,ఆలయ సభ్యుడు రవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి మండల సమాఖ్య ఆవరణలో పర్యావరణ హిత గణేష్ నిమజ్జనం



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** స్వచత హేసేవ కార్యక్రమంలో భాగంగా సమైక్య ఆవరణలో పర్యావరణహిత గణేష్ నిమజ్జనం ఘనంగా ఎంపీడీవో రామకృష్ణ మండల అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గౌరవనీయులైన ఏ పి డి ఏపీవో ఏపిఎం సీసీ లు,వివో లు పాల్గొనడం జరిగింది.

## మహిళాలు పెరటి కోళ్ల ద్వారా ఆదాయం పొందాలి



**ప్రజాపక్షం /దిలావర్‌పూర్ :** మండలంలోని చైతన్య మండల సమాఖ్య భవనంలో మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. 45 రోజుల పాటు పెంచిన పెరటి కోళ్లలో నుంచి మొత్తం 900 కోడి పిల్లలను మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మల్లేష్, చందు, మారుతి పటేల్, చైతన్య, రాధిక పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు కోడి పిల్లలను పంపిణీ చేశారు.మహిళలు పెరటి కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో ఏపీఎం భోసు, సీసీలు పోశెట్టి, ముత్యం, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు, గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ రాక

**ప్రజాపక్షం /తానూర్ :** ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నేడు  తానూర్ మండలంలో పర్యటించనున్నట్లు మండల అధ్యక్షులు పూండ్ర లక్ష్మణ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తానూర్ రైతు వేదికలో మండలానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.